REGD No. H 18 ఏడిప్రతి 0-25 పై. 9-9-66 శుక్రవారం

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకటరామానాయుడు

సంపుటి 38 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 36

## ఒరిస్సా రాజీనామాలు

ఒరిస్సామంత్రులు బహు తెగింపు మనుషులుగా వున్నారు. ముఖ్యమంత్రి కాబోలు మార్చాడట; అంతే, 13 మందిలో 12 మంది తక్షణం రాజీనామాలిచ్చి కూర్చున్నారు. మన ఆంధ్రమంత్రులే ఎన్నో దెబ్బ మీద దెబ్బలు తగిలినా కదలడం రాదు, కాగితం మీద కలం పెట్టలేదు!

ఈ ఒరిస్సా తిరుగుబాటుదార్ల వెనుక యుగంధరుడు బిజూపట్నాయక్ వున్నట్టున్నాడు. కాంగ్రెస్ అగ్రనాయకత్వంలోని పెద్దమనుషులొక్కొక్కరు ఒక్కొక్క రాష్ట్రంలో ఈవిధంగా వుండబెడుతుంటే కాంగ్రెస్ బాగుపడేదేంది?

# బ్రహ్మానందరెడ్డిగారిని బలపరచడమా? సంజీవరెడ్డిగారిని సమర్థించడమా?

## పిసిసి సభ్యత్వాలపైవచ్చిన ఆక్షేపణలమీద తీర్పు ఈ సమస్యపై కామరాజ్ తీసుకునే నిర్ణయంమీద ఆధారపడి వుంటుందా!

**ప్రదేశ్ కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ ఎన్నికకు కాంగ్రెస్ అధ్యక్షునిచేత తేదీ నిర్ణయింపజేసుకోవడంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు విజయం పొందారనే హైదరాబాదు రాజకీయవర్గాలలో భావింపబడుతున్నది.**

ఎలక్షన్ తేదీ ప్రకటింపబడిందికాని; పి సి సి సభ్యత్వాలపైవచ్చిన ఆక్షేపణలమీద కాంగ్రెస్ అధ్యక్షుడు తన తీర్పును ప్రకటించలేదు. ఈతీర్పు కాంగ్రెస్ నిబంధనావళినిబట్టి, లేక ఆక్షేపణల అర్హతానర్హతలనుబట్టి వుండబోదని; 1967 ఎన్నికల అనంతరం ఆంధ్రకాంగ్రెస్ నాయకత్వానికి సంబంధించి బ్రహ్మానందరెడ్డిగారిని బలపరచడమా, సంజీవరెడ్డిగారిని సమర్థించడమా అనే విషయంలో శ్రీ కామరాజ్ తీసుకునే నిర్ణయాన్నిబట్టి వుంటుందని రాజకీయ పరిశీలకులు వెలిబుచ్చుతున్నారు.

**ఆంధ్ర కాంగ్రెస్‌లోని ఇరువర్గాల మధ్య ఎలక్షన్ కమిటీ అభ్యర్థికి సంబంధించి సామరస్య కృషిని శ్రీ కామరాజ్ ఇంకా విరమించలేదని; ఇక ముందుగూడా కొనసాగించగలరని తెలుస్తున్నది. అయితే ఇంతవరకు ఈ విషయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు విఫలుడయ్యాడు.**



ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ఢిల్లీకి పోకుండే ఎలక్షన్ తేదీ ఇప్పుడు నిర్ణయమయ్యేదికాదు. 6 తేదీ సాయంకాలంకూడా తేదీ నిర్ణయం కాలేదు. ఇంక నిర్ణయం కాదనే అనుకున్నారు. 7 తేదీ పత్రికల్లోకూడా తేదీ నిర్ణయానికి కాంగ్రెస్ అధ్యక్షుడు తిరస్కరించినట్లు వార్తలు



వచ్చాయి. కాని బ్రహ్మానందరెడ్డిగారు పట్టుబట్టినందువల్ల 6 తేదీ ప్రొద్దుపోయిన తర్వాత కామరాజ్ ఎలక్షన్ తేదీ ప్రకటించారు. అయితే మంత్రివర్గీయులు కోరుకుంటున్నట్లు ఎర్నాకులం ఏ. ఐ. సి. సి. కి ముందే నిర్ణయం కాలేదు. ముందు వెనుకలకు తేడా ఏమిటో మనకు తెలియదు. ముందైతే, రాష్ట్ర నాయకత్వాన్ని తనదని అనిపించుకొని ఎర్నాకులం ఏ. ఐ. సి. సి లో పాల్గొనే అవకాశం బ్రహ్మానందరెడ్డిగారికుండవచ్చు. అఖిలభారత రాజకీయాలలో అది వారికి వుపయోగపడేది.

ఎలక్షన్ తేదీ నిర్ణయించుటకు కామరాజ్ ఈవిధంగా ఎందుకు తటపటాయిస్తున్నాడో చెప్పలేము. తేదీ ప్రకటించడానికి ముందుకూడా కామరాజ్ రాజీ ప్రయత్నం చేశాడని; అదికూడా సఫలం



కాలేదని తెలుస్తున్నది. సమైక్య వర్గీయులలో అనైక్యతవల్ల ఒప్పందం కుదరలేదని మంత్రివర్గీయులంటారు. ముఖ్యమంత్రి తాను సూచించే అభ్యర్థినైతేనే ఒప్పుకుంటానని పట్టుబట్టినందువల్ల కామరాజ్ ప్రయత్నం విఫలమైనదని సమైక్యవర్గీయులు ఆరోపిస్తారు. ఇరువురికీ అంగీకారమైన అభ్యర్థిని సూచిస్తే తమకు ఆక్షేపణలేదని వీరి వాదం. అయితే అలాంటి అభ్యర్థి ఎవరైనా వున్నారా? కాంగ్రెస్ అధ్యక్షుని దృష్టిలో గోపాలరెడ్డిగారిపేరువుండవచ్చు. కాని రాజీ అభ్యర్థిగా వుండుటకు గోపాల

రెడ్డిగారు సుముఖంగాలేరు. వారు ఆవిషయాన్ని యిరువర్గాలవారికి చెప్పివేశారట కూడా. మేమడిగినా అదేమాట చెప్పారు. అందువల్ల గోపాలరెడ్డిగారి ప్రశ్న వుండదు. వారు కానప్పుడు అలాంటివ్యక్తి మరొకరెవరున్నారు?

కామరాజ్‌గారు మొన్నకూడా ఢిల్లీలో ముఖ్యమంత్రిని అభ్యర్థుల జాబితా ఒకటి యివ్వమని అడిగాడని; అందుకు ముఖ్యమంత్రి నిరాకరించాడని తెలుస్తున్నది. 29 తేదీ ఎన్నికకు తనఅభ్యర్థి ఎవరైనదికూడా

వాటిపై కామరాజుగారి వైఖరి, నిర్ణయము ఏవిధంగా వుండబోతుందో తెలియదు. ఎలక్షన్ కమిటీలో రుక్మిణమ్మగారి సభ్యత్వం

విషయం స్పష్టంగా చెప్పివున్నారుకూడా. ప్రభుత్వోద్యోగులకు వర్తించే నిబంధనలు వీరికి వర్తించవు. సుప్రీంకోర్టు తీర్పులు

## సంజీవరెడ్డి పోటీకి విముఖుడేనా?

ఆరోజుతప్ప ముందుగా వెల్లడించనని చెప్పినట్లుకూడా తెలుస్తున్నది. ముఖ్యమంత్రి ఈవిషయంలో దాలగట్టిగా నిలబడినట్లే వున్నాడు- దృఢమైన వైఖరి అవలంబించకుంటే, జనరల్ ఎన్నికలలోగా ఈ కాంగ్రెస్ ఎన్నికలకమిటీ ఎన్నిక జరిగే అవకాశమే వుండకపోవచ్చు. కామరాజ్‌గారు ముంచకుండా, తేల్చకుండా ఇట్లనే కాలం గడిపివేసినా వేయవచ్చు.

పిసిసి సభ్యులపై వచ్చిన ఆక్షేపణలకు సంబంధించి ముగ్గురి సభ్యత్వాలు రద్దు కావచ్చునని మంత్రివర్గీయుల వూహ. 8 మందివి రద్దవుతాయని సమైక్య వర్గీయుల మాట. అన్నీ వూహాగానాలే, వదంతులే కాని; అసలువిషయం ఎవరికీ అంతు దొరికినట్లులేదు. ఈవూహాగానాలు సాదిక్ అలీ సిఫారసులమీద జరుగుతున్నవి.

చెల్లదని మంత్రివర్గీయులు; వి. బి. రాజుగారి సభ్యత్వం చెల్లదని సమైక్యులు చెప్తున్నారు. రుక్మిణమ్మగారి సభ్యత్వం రద్దుకు సాదిక్ అలీ సిఫారసుచేసారని ఒక వార్త. ఈమె సభ్యత్వం విషయంలో మంత్రివర్గీయులు అంత ఆసక్తిని చూపుతున్నట్లుగాలేదు. రెండుస్థానాలకు ఎన్నిక జరిగినప్పుడు, ఒకసీటు ఎటూసమైక్యులకు వస్తుంది. అందువల్ల రుక్మిణమ్మగారి సభ్యత్వం రద్దయినా ఒకటే; కాకున్నా ఒకటే అని వీరిభావం.

ఇక వి. బి. రాజుగారి సభ్యత్వం ఏ పరిస్థితుల్లోను రద్దుకాబోదనే అంటున్నారు. ఆర్.టి.సి. ప్రభుత్వశాఖకాదు. ప్రయివేటు కంపెనీలవలెనే అదికూడా ప్రభుత్వానికి అన్నిపన్నులు చెల్లిస్తుంది. ఇదివరకొకసారి శాసనసభలో న్యాయశాఖామంత్రి ఈ

కూడా ఈ విషయాన్నే ధృవపరుస్తాయి. అదీగాక శ్రీ డేబర్ ఖాదీబోర్డు అధ్యక్షుడు; శ్రీ ఖండుభాయ్ దేశాయ్ ఇంకోసంస్థానికి అధ్యక్షుడు; శ్రీ రఘునాథసింగ్ మరో సంస్థకు అధ్యక్షుడు. వీరందరికీలేనిఅనర్హత ఒక్క వి. బి. రాజుగారికి యెట్లా వస్తుంది? అందువల్ల ఏదృష్టితో చూచినా వి. బి. రాజు సభ్యత్వం రద్దు కాదనే అందరూ అభిప్రాయపడుతున్నారు. గతంలో కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానాలు కూడా ఒక సూత్రాన్ని అనుసరించలేవని; అవీ సందర్భాలకు, సమయాలకు అనుగుణంగా వున్నవని; అందువల్ల కార్యవర్గం కూడా ఈ విషయంలో ఏమీ చేయలేకపోవచ్చుననికూడా అంటున్నారు. అనేలు

—కొరవ 7 వ పేజీలో

